

# అపరిష్కారం

'మానస'

ప్రమోషన్ మీద హైదరాబాద్ ట్రాన్స్‌ఫరైన దగ్గర్నుంచీ బాధ్యతలు పెరిగాయి. నలభైమంది పనిచేసే ఆ డిపార్ట్‌మెంటుకి అన్నివిధాల హెడ్డుని. అటెండెన్సు రిజిష్టరు చెక్ చేస్తు చేస్తూ ఆగిపోయేను-

ఎస్. మాధవరావ్, సీనియర్ క్లర్క్- నెలరోజులనుంచీ ఆబ్సెంటు. హెడ్ క్లర్క్‌ని పిలిచి అడిగేను.

"మాధవరావ్ తరచు అలా సెలవుల్లోనే ఉంటాడు సార్. ఉట్టి త్రాగుబోతు- నిషా ఎక్కువైతే ఆఫీసుకి ఓ పూటొచ్చి ఓపూట మానేస్తాడు. గుర్రప్పందేల సీజన్లో అయితే అసలు ఆఫీసు మొహమే చూడడు. ఇప్పుడు ఊళ్ళో రేసులున్నాయి సార్."

"ఐసీ.. మరి ఇతనిమీద యాక్షన్ తీసుకోరా ?"

"ఇప్పటిదాకా తీసుకోలేదండీ...."

"ఏం ఎందుచేత?...."

"ఏం లేదండీ, అతను పైవాళ్ళకు కావలసిన వాడు"

"అంటే...."

"భరద్వాజగారు .. అదే, మన మేనేజరుగారు ప్రస్తుతం పారిస్‌లో ఉన్నారు కదండీ"

"అవునూ"

"ఆయనకి దగ్గరవాడండీ ఈ మాధవ రావ్- ఆయన్తో కలిసే రేసులాడేవాడట ఆయన్తోనే మందు కొట్టేవాడు ."

"ఐసీ ., అయినా మనమిలా జాప్యం చేస్తే, మనమే సంజాయిషీ చెప్పుకోవాల్సొస్తుందేమో"

"అఫ్‌కోర్స్ నిజమంతేనండీ"

"కాబట్టి రేపతను ఆఫీసుకొస్తే .. నన్ను కలవమని చెప్పండి"

"అలాగే సార్"

హెడ్‌క్లర్క్ వెళ్ళిపోయేడు. అటెండెన్సు రిజిష్టరు పేజీలు వెనక్కి తిప్పేను. మాధవరావ్ పేరున్న చోటల్లా ఆబ్సెంటే కనపడ్తోంది-

అచేతనంగా గతం కళ్ళముందు మెదిలింది...

○ ○ ○

"ఎస్. మాధవరావట.... మీ హెడ్డాఫీసులోనే పనిచేస్తున్నాట్ట. పద్మ ఫొటో

చూడగానే చెప్పేసేదట నచ్చిందనీ, చేసుకుంటాననీ— మంచిసంబంధం.... కట్నం ఆశ లేదు. . వెంటనే వచ్చి అన్నీ మాట్లాడేసుకుంటే బావుంటుంది అని మాబావమరిది తోడల్లుడు ఉత్తరం ం నేడు...!

అబ్బాయి జీతమెంతో..... ఆఫీసు పరీక్షలు పేసయ్యేడో లేదో, కుర్రాడి మంచి చెడ్డలు కనుక్కోండి మూర్తి గారూ . అన్నీ కుదిర్తే వచ్చేనెలలో ముహూర్తాలు పెట్టించేద్దాం. వెంకట్రావు ఆత్రంగా వచ్చి అడిగేడు.

"అంటీ ముట్టనట్టు బతగ్గానే సరి కాదు. మనకీ ఇద్దరు ఆడపిల్లలున్నారన్న సంగతి మర్చి పోకూడదు....ఎవరికైనా సంబంధం మాట్లాడితే మీ నోటిముత్యాలేం రాలిపోవు." అంటూ మా ఆవిడ చెప్పుతూనే ఉన్నా పాతికేళ్ళ క్రితం నా పెళ్ళి తప్పించి.... మరో పెళ్ళి విషయంలో జోక్యం చేసుకోలేదిన్నాళ్ళూ అందుకే

"సారీ వెంకట్రావు గారూ ... డోంట్ మిస్టేక్‌మీ! నాకు హెడ్డాఫీస్ స్టాఫ్‌తో పరిచయం తక్కువ. అందులో ఈ అబ్బాయెవరో నాకు అసలు తెలీదు. రాకపోతే జీతమెంత అన్నారు కాబట్టి.... సర్వీసెంతో చెబితే.... ఉజ్జాయింపుగా ఎంతొస్తుందో చెప్పగలను" అన్నాను.

"పోనీ ఎవరికైనా రాసి కనుక్కోండి"

"చెప్పే కదండీ... అందరితో అంతంత మాత్రం పరిచయమేనని. ఓ పని చెయ్యండి స్వయంగా మీరే వెళ్తే పోలా?"

"వెళ్తాను. అదికాదు. ఆఫీసులో కూడా తెల్సుకుంటే బెటరని"

"నిజమే!"

"పోనీ మూర్తిగారూ .. మీకు తెల్సిన వాళ్ళ పేర్లు ఒకటి రెండు చెప్పండి. ముక్కూ మొహం తెలీకుండా వెళ్ళి ఎవర్నో ఒకర్ని అడిగేస్తే బావుండదు కదా ఫలానా అని నన్ను నేను పరిచయం చేసుకొని, ఏదో పనున్నట్టు వాళ్ళదగ్గిర కూర్చుని, నెమ్మదిగా ఎంక్వైర్ చేస్తాను."

"భలేవారు మీరు ఆమాత్రం నాకు తెల్సిన వాళ్ళుంటే నేనే రాసేద్దును కదా ఉత్తరం !"

"సర్లెండి థాంక్యూ మరి వస్తా"

"మంచిది!"

ం ం ం

"సర్లెండి ... మీ నిర్వాకం కొత్తేముంది? మీరు పూనుకుని ఎవరికైనా ఉత్తరం రాసినా.... ఎవర్నైనా కల్సుకోమన్నా.... అదో విషయం అయ్యేది గానీ, 'సారీ వెంకట్రావుగారూ' అని చెప్పి పంపటంలో వింతేం లేదు. కానీ బాబూ ఇరుగూ పొరుగూ అన్న తరువాత ఒకళ్ళ కొకళ్ళు మాట సాయం అన్నా చేసుకోకపోతే కుదర్దు పద్మా .

---

✱

టక్ - టక్ - టక్

ఎవరది?

నేనే! అవకాశాన్ని!

నేన్నమ్మను! అవకాశం ఒక్కసారేగా తలుపుతట్టేది?




మన పిల్లలు ఒకళ్ళకొకళ్ళె ఉంటారా.., కష్టమొచ్చినా సుఖ మొచ్చినా వెంకట్రావుగారి భార్య అన్నింటికీ మనింట్లో ముందుంటుంది, పాపం ఆయన మీమీద అంత పెద్ద రికాన్నుంచివస్తే మీరు సారీఅనేయడం ముందు నాకు తల కొట్టేసినట్టుగా ఉంది. పైగా మీకు హెడ్డాఫీసులో స్నేహితుల్లేరని బొంకేదమా? రామ చంద్రరావూ, కనకరాజూ, సుబ్బారావూ, అవధానీ..., సత్యనారాయణా.... ప్రసాదరావూ ఇంతమందీ కట్ట కట్టుకుని పారిపోయేరా ఇండియా వదిలేసి."

"సుజాతా ఆపుతావా నీ స్తోత్రం..., పెళ్ళిళ్ళ విషయాల్లో తల దూర్చ కూడ దన్నది నాసిద్ధాంతం.. అబ్బాయి జీత మెంతో...., పరీక్షలుపేసయ్యేడో లేదో ప్రమోషనెన్నాళ్ళలో వస్తుందో ఐదు నిముషాల్లో చెప్పగలను, చెబితే అంత టితో వదుల్తారా...? ఎలాగూ ఇంత వాకా కనుక్కుని పుణ్యం కట్టుకున్నారు కాస్త ఈ కట్నం విషయంలో కూడా మీ ఫ్రెండుకోమాట వెయ్యరూ అనో.., పెళ్ళివిషయాలు కూడా మాట్లాడి పెట్టండి అనో దింపుతారు. రేపు ఖర్మంచాలక అబ్బాయికీ, అమ్మాయికీ చెడినా ఏదైనా హెచ్చు తగ్గులొచ్చినా మనం ఇరకాటంలో పడాలి. కాబట్టి.. అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరం మేలు. కాబట్టి నువ్వింక స్తోత్రం ఆపచ్చు"

"బాబూ మీతో ఈ ప్రస్తావన తీసుకు రావడం నాది బుద్ధితక్కువ."

"అదేనోయ్ ట్యూబ్ లైటూ. నే చెప్పేది అంత్య నిష్టూరం కన్నా ఆది నిష్టూరం అన్న సామెత నీకు తెలిసుంటే బుద్ధితక్కువ పని కాదు. బుద్ధిఎక్కువ పనే చేసేవాడిని తెలుసా"

○ ○ ○

"అంతా అమ్మాయి పద్మ అదృష్టం.. అబ్బాయి బుద్ధిమంతుడు. ఎమ్మే ఫస్టుక్లాసు, వెయ్యిరూపాయలు జీతం. ఆఫీసు పరీక్షలు రెండిటిల్లోనూ

ఒకటి పేసమ్యేడు. రెండోవానికీ కట్నా ద కట్నం అక్కర్లేదన్నారు. నేనే లాంఛనాలకింద పదిహేనువేలిస్తానని చెప్పేను. ఫోటోలో చూశాంకదా, వేరే అమ్మాయిని చూడక్కర్లేదు, కావాలంటే అబ్బాయెక్కడే వస్తాడని చెప్పారు తల్లిదండ్రులు. కారు మీరు తప్పకుండా రావాలి, మాఇంట్లో మమ్మల్ని చూసినట్టూ ఉంటుంది... నిశ్చితార్థం తాంబూలాలు పుచ్చుకున్నట్టు ఉంటుందీ అని ఆదివారం రమ్మని వాళ్ళని మరీ మరీ ఇన్వైట్ చేసి ఒప్పించేను. ముహూర్తాలు కూడా పెట్టించి ఉంచమని చెప్పేరు"

"సో మూర్తిగారూ ......ఆదివారం సాయంత్రం ఫార్మల్‌గా మనింట్లో పెళ్ళిచూపులూ ... ..నిశ్చయ తాంబూలాలూ . మీరూ, మీ శ్రీమతిగారూ దగ్గరుండి జరిపించాలి ఈ శుభ కార్యం ."

"భలేవారు వెంకట్రావుగారూ . మీరుచెప్పాలా...., మనింట్లోపెళ్ళిదీ "

'థాంక్యూ మూర్తిగారూ..వస్తాను'

"మంచిది ..,"

"హమ్మయ్య ఇప్పటికైనా మీనోటి ముత్యం ఒక్కటి జారింది."

"పొంపాటుపడ్డావు నేను రాను. కావాలంటే ఆ ది వా రం నువు వెళ్లు వాళ్ళింటికి."

"అదేమిటి మళ్ళీ?"

"వెంకట్రావేమన్నాడో విన్నావా.?'

"ఏమన్నాడూ..., మీరూ, మా శ్రీమతిగారూ తప్పకుండా రావాలి అన్నాడు."

"అలాగంటే పరవాలేదు—దగ్గరుండి జరిపించాలీ శుభకార్యం అన్నాడు. అంటే మనమీద ఓ బాధ్యత మోపుతున్నాడన్నమాట . . సో. . అక్కడ ఏదైనా అభాసైతే ???"

కాబట్టి

అంత్య నిష్ఠూరంకన్నా ఆదినిష్ఠూరం "

"అన్నా నిజం అనకూడదుగానీ.. మీమాటలెలా ఉంటాయంటే, శుభం పలకరా అంటే పెళ్ళికూతురు . "

"అంత్య నిష్ఠూరంకన్నా అన్న సామెత నీకసలు తెలిసుంటే ఇందాకే వెళ్ళిపోయిన వెంకట్రావుతో ఆగిపోయుండేది టాపిక్కు..వాడ్డాయనే?"

o o o o

"మంచి చదువూ మంచి ఉద్యోగం సాంప్రదాయం, అన్నీ చాలా బాగుందని మురిసిపోయాను. కట్నం వద్దన్నాడని ఇంకా సంబరపడిపోయాను అబ్బాయి మొహంలో కళా కుటుంబ సాంప్రదాయం చూస్తుంటే నామటుకు నాకు అన్నివిధాలా బాగానే ఉందనిపిస్తున్నా మనసు పీకుతోంది మూర్తిగారూ ,

సంబంధంచెప్పిన మా బావమరిదికీతోడల్లుడే- స్వయంగా హైదరాబాద్ నుంచి పరిగెత్తుకొచ్చి మరీ చెప్పేడు, అబ్బాయి తాగుబోతనీ గుర్రప్పందేలు ఆడ్తాడనీ, ఇదంతా తనకి తర్వాత తెల్సిందనీ, ఇప్పుడు తెలిసి తెలిసి ఇల్లాంటి సంబంధం కలుపుకోగలమా"

"కష్టమే, అన్నీ మనమంచికే అంటారు చూశావా అలా అయినస

ట్టుంది-వదిలెయ్యండిక."

"ఒకవిధంగా అలాగే అనుకుంటు న్నాను. కానీ ఆఫీసులో మీ ఫ్రెండ్స్ ద్వారాకూడా మనకీసంగతి ధృవపడితే ...మనం ఎల్లుండి వాళ్ళొచ్చేలోపలే టెలిగ్రాం యిచ్చి చేతులు కడిగేసుకో వచ్చు.... మూర్తిగారూ ., అవతల టైము ముంచుకొస్తోంది-నాకేం పాలు పోవటంలేదు ...."

దయచేసి మీ ఫ్రెండ్స్ఎవరికైనా ఫోన్జేసి కనుక్కోరూ ... .

"అలాగే. మొన్న మీరడగినప్పుడు జ్ఞాపకం రాలే-గానీ మీరు హైదరాబాద్ వెళ్ళిపోయిన తర్వాత గుర్తుకొచ్చింది కనకరాజూ, అవధాన్లు అని నా క్లోజ్ ఫ్రెండ్సున్నారు హెడ్డాఫీసులో . వాళ్ళకి ఫోన్ చేస్తాన్లెండి.... కంగారుపడకండి"

"కంగారుకాదు- అర్జెంటుగా చెయ్యాలి మీరు-అందుకే ఇలా ఆఫీసుకి పరుగెత్తుకువచ్చా..."

"ఓకే ఇప్పుడే చేస్తున్నా .."

o o o o

"మాధవరావ్ రెగ్యులర్గా గుర్రప్పందేలు ఆడేమాట వాస్తవమేగానీ ఎప్పుడూ విన్నింగ్ పేండేనట , తరచు తాగుతాడు గానీ . ఒళ్ళుమర్చిపోయి ప్రవర్తించడట....—ఇదండీ కనకరాజూ .. ,అవధాన్లు దగ్గర్నుంచి నాకొచ్చిన సమాచారం. ఆపైన మీ ఇష్టం....?"

"థాంక్సండీ. మెనీ మెనీ థాంక్స్. నిజంగా దేవుడు నాపాలిట ఉన్నాడు కాబట్టి . అదృష్టవంతుడ్నయ్యేను, లేకపోతే చేతులారా అమ్మాయి జీవితం నాశనం చేసుండేవాడ్ని కదా."

"అవును మరి."

"అందుకే, ఇప్పుడే ట్రంకాల్ చేసి చెప్పేస్తా వాళ్ళకి, అమ్మాయికిప్పట్లో పెళ్లి చెయ్యదల్చుకోలేదని"

"యస్ ముందావనిచేసిరండి."

o o o o

"మే ఐ కమిన్ సార్?"

"యెస్...."


"నాపేరు మాధవరావు, సీనియర్ క్లర్క్ని- రమ్మని పిలిచేరుట- హెడ్ క్లర్క్గారు చెప్పేరు."

"ఐసీ ... యూ ఆర్ మాధవరావ్? వెరీగుడ్.... కూర్చోండి"


"పరవాలేదు సార్"

"చూడండి మిష్టర్ మాధవరావు, మీరు వయసులో చాలా చిన్నవారు. అశ్వమేధ యాగం, మద్య పానం

**పుష్పక విమానం**



జూలియస్ సీజర్నాటి "సర్కస్ మాక్సిమస్" అనే స్టేడియంలో లక్షన్నరమంది కూర్చునే ఏర్పాటుండిట వానిని సీజర్ - రెండున్నర లక్షలమందికి సరిపడేట్లు పెంచాడట.




రెండూ మంచివి కావు అఫ్ కోర్స్ అవిమీ వ్యక్తిగత విషయాలనుకోండి, అయినా మీ ఆరోగ్యం దృష్ట్యాఅయినా కూడా అవి కూడనివి ఏమంటారు?"

మాధవరావ్ సమాధానం చెప్పలేదు. నేలచూపులు చూస్తూ నిల్చున్నాడు

"ఉన్న శలవంతా వాడేశారు ... సంవత్సరం మొదట్లో, శలవ లేనప్పుడు శలవ పెడితే ..జీతం నష్టమేగా అని అనిపిస్తోందేమో మీకు డిపార్ట్‌మెంటల్‌గా 'యాక్షన్' కూడా ఉంటుందన్న సంగతి మర్చిపోకూడదు మీరు. మీ మేలుకోరి చెబుతున్నాను దురలవాట్లకి స్వస్తి చెప్పండి, బుద్ధిగా ఆఫీసుకి రండి ...! రెండునెల్లో మీ ప్రవర్తనలో మార్పు లేకపోతే ..మిమ్మల్ని సస్పెండ్ చెయ్యమని నే రికమెండ్ చెయ్యాల్సుంటుంది-ఇక మీరెళ్ళొచ్చు"

మాధవరావ్ తలవంచుకు వెళ్ళిపోయేడు!

○ ○ ○

"ఇంతకుముందైతే . అప్పుడప్పుడైనా ఆఫీసుకివచ్చేవాడు. మీరు చివాట్లు వేసిన తర్వాత మళ్ళీ రాలేదు. ఐదు నెల్లైపోయింది. ఇప్పటికే మూడుసార్లు జీతంనష్టంమీద అసాధారణమైన శలవ ఇచ్చాము పోనీ ఏ హెల్త్‌గ్రౌండ్స్ మీదైనా శలవపెడితే ...చూసీ చూడనట్టూరుకోమని మనం పైకి రాసిచ్చు 'నాకు ఆఫీసుకి రావాలని లేదు- నేరానంతకాలం జీతనష్టంమీద శలవివ్వండి' అని ఓ కార్డుముక్క రాసి పడేశాడు - ఏం చెయ్యమంటారు?" హెడ్‌క్లర్క్ ఫైలు పుచ్చుకుని వచ్చి నిల్చున్నాడు.

"ఐసీ .మనరూల్సెలా ఉన్నాయి?" అన్నాను

"నోటీసిచ్చి. గడువు తేదీలోపు

చేరకపోతే.... ఉద్యోగం తనకు తానుగా వదిలేసినట్టుగా పరిగణించబడుతుందని రాయాలి ఆతర్వాత అతనికి రావలసిన ప్రావిడెంటు ఫండు వగైరా ఇచ్చి పంపివెయ్యడమే!"

"సరే ... ఏం చేస్తాం అపనే చెయ్యండి!"

"అలాగేసార్!"

ం ం ం

అవధాని చాలాసార్లు పోరేడు వాళ్ళింటికి రమ్మని. ఆరోజు వెళ్ళాలని పించి బయల్దేరేను. మలక్‌పేటలో ఉంటున్నాడు అవధాని.

మునిసిపల్ కాలనీ రాగానే హఠాత్తుగా కారుస్పీడు తగ్గించేను. టీస్టాలు ముందు బెంచీమీద కూర్చుని రేసు పుస్తకం ఆత్రంగా తిరగేస్తున్నాడు మాధవరావ్. నన్నూ నా కారునీ చూడలేదు తనపనిలో నిమగ్నమైపోయేడు. ఆపి .. పిలిచి చివాట్లు పెడదామా అని అనిపించింది. కానీ,

అవ్వింటికీ తెగించినవాడు.'నువ్వేవడివీ నోరుముయ్యి అంటే నా పరువేం కావాలి?' అంతే, మళ్ళీ కారు స్పీడు పెంచేశాను.

"మంచి పని చేశావు పలకరించకపోవడమే మంచిది ...! ఏదో సాటివాడూ ....కుఱ్ఱాడుకదా అని నే ఒకటి రెండుసార్లు పెద్దరికం వెలగబెట్టి దెబ్బతినాల్సొచ్చిందిమూర్తీ!" అన్నాడు అవధాని, ఇలా జరిగిందయ్యా దార్లోఅంటే!

సాయంత్రం అవధాని ఇంటినుంచి వస్తూ,....చూసేను, బార్ ఆరుబయట లాన్సులో కూర్చుని తాగుతున్నాడు మాధవరావు.

ం ం ం

మాధవరావుకి నోటీసిచ్చించేశాను. నెలరోజుల్లో ముగుస్తుందా గడువు!

"మాధవరావు సైవాళ్ళకి కావలసిన వాడండీ ..!" హెడ్‌క్లర్క్ అన్న మాట మనసులో మెదిలింది అంతే, స్టెనోని పిల్చేను.

"భరద్వాజగారూ! . మాధవరావు మీకు కావల్సినవాడని చాలాకాలం జాప్యం చేసి నయానా, భయానా ప్రయత్నం చేసేం ఇంతకాలం..! అతని తత్వంలో మార్పులేదు. అందుకే వాలెంటరీ వెకేషన్ నోటీసిచ్చేము" అని రాస్తూ .. దాని కాపీ ఆయనకి పంపించేసేను...లేకపోతే నామీదపడి ఏడుస్తాడని!

మూడు వారాలు గడిచిపోయేయి!

ం ం ం

ఫారిన్ డిప్యుటేషన్ పని అయిపోయి తిరిగి వచ్చేసేడు భరద్వాజగారు. సరాసరి నాదగ్గరకొచ్చి ... నే చేసింది పొరపాటని మండిపడ్డాడు.

"కాదు!" అని ఖచ్చితంగాచెప్పేను! "కాదు... కాదు.... కాదు" అని బల్లగుద్ది,"రండి నేఋజువుచేస్తా" అన్నాడు

"సరే" అన్నాను.

మర్నాడు ఆదివారం ....!

కౌంటర్లో డబ్బు డిపాజిట్ చేసి, రేసుబుక్కు పుచ్చుకుని తన్మయంగా చూస్తున్నాడు మాధవరావు పరిగెట్టే

గుర్రాల్ని. పందెం ఓడిపోయేడు.... ఓడినకొద్దీ అతనిలోసహనంపెరిగింది। ఒక్క పందెం కూడా కొట్టలేదు. అయినా పదేపదే వేస్తున్నాడు మారంగా కూర్చుని ఈతతంగం అంతా చూస్తున్నాం నేను, భరద్వాజగారూ।

రేసులైపోయి మాధవరావు ముందు నడుస్తున్నడు. వెనగ్గా నేనూ భరద్వాజ గారూ అనుసరిస్తున్నాం.... అతనికి తెలీకుండా।

"ఇప్పుడతనెక్కడికి వెళ్తాడో నాకు తెలుసు కావాలంటే చూడండి. సెంటర్లో ఆ బార్‌కి వెళ్తాడు "

భరద్వాజగారు మాట్లాడలేదు నడుస్తున్నాడు.. నే చెప్పినట్టే మాధవరావు బార్‌లో కెళ్ళేడు. నే ఇంతకు ముందు చూసినబారే. కూర్చున్నాడు. క్షణాల్లో రమ్‌బాటిల్ వచ్చింది గడ గడ తాగుతున్నాడు

మౌనంగా కదిలేడు భరద్వాజగారు నేను ఫాలో అయ్యేను ఆయన్ని.

"సారీ మిస్టర్ మూర్తీ, మిమ్మల్ని అనవసరంగా శ్రమ పెట్టేను. యూ ఆర్ కరెక్ట్।"

"ఇటోకే సార్।"

o o o

మొర్నాడు భరద్వాజగారు మళ్ళీ వచ్చేరు—

"నిన్న సాయంత్రం మిమ్మల్ని కలిసి లేసిన తర్వాత మళ్ళీ బార్‌కి వెళ్ళేను. మాధవరావు అక్కడే ఉన్నాడు.

"ఐసీ।"

"రాత్రి పది దాకా తాగుతూనే ఉన్నాడు."

"చెప్పేకదాసార్, నేను నా కళ్ళారా చూసిన తర్వాతే ..సస్పెన్షన్‌కి రెకమెండ్ చేసేను।"

"అతని పతనానికి పరోక్షంగా నేనే కారకుడిని మూర్తిగారూ।"

నేను మాట్లాడలేదు.

"సంవత్సరం క్రితం ఇక్కడ నేను రేసులు ఆడేరోజుల్లో .... ఆ నేనతన్ని కావాలనేతీసుకెళ్ళే వాడిని. జ్యోతిష్యం, సంఖ్యా శాస్త్రం అంటే అతనికి హాబీ, ఆవంటే పిచ్చి నాకు.


ఏరోజు . ఏరైముకి.... ఏగుఱ్ఱం గెలుస్తుందీ, ఎప్పుడు జాక్‌పాట్ తగుల్తుందీ ఏవేవో లెక్కలేసి అలవోగ్గా చెప్పేవాడు నేను అది గెలుస్తుందే వాడిని అదంతా యాదృచ్ఛికంకావచ్చు కానీ అతని మాటమీద గురినాకు. తనెప్పుడూ గుఱ్ఱప్పందేలు ఆడలేదు. నే గెల్చిన దాంట్లో షేరిచ్చినా పుచ్చుకునే వాడుకాదు.

అతని కంపెనీ కావాలనే సు మలక్‌పేటలో ఆబార్‌కితీసుకెళ్ళేవాడిని.

---

సీత : ఈత భలేమంచి వ్యాయామమోయ్ రోజూ ఈతకొడితే మనం స్లిమ్‌గా అందంగా, ఆరోగ్యంగా ఉంటాం.

రాణి : అయితే బాతులెందుకలా లావుగా, అసహ్యంగా ఉంటాయ్




నేను రమ్మన్నా... తను కూల్ డ్రింక్ తాగేవాడు. కనీసం టేస్ట్ కోసం కూడా ట్రై చెయ్యలేదు. అతనిలో ధృఢనిశ్చయం నాకు తెలిసినా ... కంపెనీ సేక్ అని నేనెప్పుడూ ఆఫర్ కూడా చెయ్యలేదు

"అలాంటివాడు ఎందుకిలా అయిపోయాడు....' అని వేధించేసింది మనస్సు అంతే, మిమ్మల్నొదిలేసిన తర్వాత మళ్ళీ వెంటనే వెనక్కి వెళ్ళిపోయేము।

వెరీ సింపుల్ మూర్తిగారూ ...

ఎవరో ఫ్రెండుద్వారా మీ పాతఊరు బందరునుంచే ఓ సంబంధం వచ్చిందిట అమ్మాయి ఫోటో చూడగానే మనసు పడ్డాడట. పైసా కట్నం లేకుండా చేసుకుంటా నన్నాడట. ఆ పిల్ల తండ్రి మంచీ చెడ్డా మాట్లాడుకుని 'కట్నం వద్దని మీరంటేమాత్రం ఇవ్వకపోతే మాకు మనసొప్పుతుందా ... లాంఛనాల క్రింద అనుకోండి. పదిహేను వేలైనా మీరు పుచ్చుకోకపోతే మాకు తృప్తిగా ఉండదు, అంటూ మంచి రోజు చూసుకుని వచ్చి పిల్లని చూసుకోమని ఆహ్వానించి వెళ్ళేట్ట .. తీరా ఇతగాడు బయల్దేరే ప్రముఖ సంబంధం అక్కర్లేదని ఫోన్జేసేరట.

ఎందుకిలా జరిగిందీ అని మధ్యవర్తి ఫ్రెండు ద్వారా తెల్సుకుంటే....

తను వెర్రిగా గుఱ్ఱప్పందేలు ఆడాడనీ చిత్తుగా తాగుతాడనీ ఆడపిల్ల వాళ్ళకి తెలిసి సంబంధం వదులుకున్నారనిచెప్పేడట ..

పిచ్చివాడు కాకపోతే 'యదార్థం అది కాదూ' అని ఋజువు చేసుకోవాల్సింది. లేకపోతే .. 'దురదృష్టం' అని సరి పెట్టుకోవాల్సింది....

రెండూ చెయ్యక పోడంతో మనసు గాయపడింది!।

అపావించబడిన మచ్చకే బలై

పోయేడు ఇప్పుడితను పక్కా తాగుబోతు. అశ్వమేధ యాగానికి బానిస."

చెబుతూ చెబుతూ ఆగి అన్నాడు భరద్వాజగారు

"మాధవరావు పతనానికి కారకుడిని నేను"

"మీరు కారు నేను. నేనూ ఎంత ప్రాప్తి అడిగినపుడు నా తత్వంకొద్దీ నేను ఏర్పించుకోక పోయినా ఏర్పించుకున్నందుకు కుర్రాడు తాగుబోతా గుర్రాలాత్రాగా అని ఓకాఫీ కూడా తాగని అతణ్ణి ఏనకరాజనీ అడగటంకన్నా నీలాంటి తాగుబోతుని జూదగాడిని అడిగుంటే బావుండేదేమో అని గట్టిగా అరవాలనిపించింది ఎలాగో ఓలపంతాన నోరు నొక్కుకుని

'బాధపడకండి భరద్వాజగారూ ఎవరి నొసటివ్రాత ఎలాఉంటే అలాగే జరుగుతుంది మనం నిమిత్త మాత్రులం. రేపతనికి పెళ్ళైతే మారిపోతాడేమో, ఆ అమ్మాయి అదృష్టంకొద్దీ ఇంతకన్నా పెద్ద ఉద్యోగమే వస్తుందేమో ఎవరు చూడొచ్చేరూ' అన్నాను.

'కాదు మూర్తిగారూ ఫోన్నుంచి తిరిగివచ్చిన తర్వాత చెబుదామనుకున్నాను నిజానికి మా అమ్మాయినే ఇద్దామనుకొన్నాను ఆ మేరకు నేతల్చుకుంటే అతని మీదొచ్చిన రిమార్కు తుడిపించేసి ఉద్యోగం ఊడకుండా చూడ్డం కాదు, ప్రమోషన్ కూడా ఇప్పించేయగలను— కానీ "

"కానీ "

"కానీ, అలన్ని దురలవాట్లలోంచి మాత్రం బయట పడెయలేను

అనుభవం మీద చెబుతున్నా సార్ నిన్నమితో రేసులో కూర్చుని, మధ్యలో లేచి పందెం కాసొచ్చేను రాత్రి బార్‌లో కూర్చుని చిత్తుగా తాగేను

నిజానికి ఈ రెండూ నేను వదిలేసి సంవత్సరన్నరైంది

కానీ,

ఏదో మనసుని మువ్వ పెట్టుకోవడం

మళ్ళీ దిగిపోవడం

దిగజారిపోవడం


ఇదో అగాధం సార్

అందుకే, మీలాంటి టీటోటల్లర్లా కాఫీ టోటర్లే అదృష్టవంతులు ఏ చీకూ చింతా, బాధా ఉండదు ఏమంటారు?

నవ్వేను—

ఆ క్షణంలో ప్రశ్నకి బదులు నవ్వేనని అతగాడికి తెలుసు!!

అటో-ఇటో-తేలిపోవాలి




పద్దెనిమిదో శతాబ్దంనాటి అయిర్లెండ్ ప్రముఖులు ద్వంద్వయుద్ధమంటే మహాపిచ్చి ప్రయాణాల్లో పిస్టల్ తెచ్చుకొని వాళ్ళకు స్వహస్తాల్లో పిస్టల్ సప్లయ్ చేసి మరి సంతోషించే వారట